**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 04.03.2017.**

# డయల్ 100కు అనేక సార్లు ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడుతున్న వ్యక్తి అరెస్టు.

నగరంలో నిత్యం పెరుగుతున్న జనాభా సంఖ్య, తదనుగుణంగా ప్రజా ప్రయోజనాలు కూడా ఎక్కువగానే ఉండటం వలన డయల్-100 సేవలు మారుతున్న అవసరాలకు అనుగుణంగా విస్తరిస్తూ వస్తున్నాయి. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే డయల్ 100కు కాల్ చేస్తే నిముషాలలో ఆ సమస్యను పరిష్కరించడానికి అహర్నిశలు పోలీస్ శాఖ శ్రమిస్తుంది. మనం చూసిన ఏ సంఘటన అయినా, మన స్నేహితుడికో, సోదరుడికో, తల్లిదండ్రులకో లేక బంధువులకో తెలియజేసినట్లు కేవలం మీ ఫోన్ కాల్ పెట్టుబడితో **డయల్-100కు** కాల్ చేసి తెలుపగలిగితే ప్రమాదం జరిగితే ప్రాణం కాపాడవచ్చు, దొంగతనం జరిగితే దొంగను పట్టివ్వవచ్చు, అగ్నిప్రమాదం సంభవిస్తే ఆస్తి నష్టాన్ని నివారించవచ్చు. ఇందుకు నగర పోలీసుల సహకారం, సహాయం ఏ ప్రదేశంలోనైనా, ఏ సమయంలోనైనా ఉంటుంది.

డయల్ -100కు వచ్చే కాల్స్‌కు అతితక్కువ వ్యవధిలో స్పందించి సగటున 7 నిముషాలలో పూర్తి చేయడం జరుగుతుంది. కాని కొంత మంది అకతాయితనంగా డయల్ 100కు ఫోన్ చేయడం లేనిపోని సమస్యలను తెలపడం సంఘటనా స్థలంలోకి వెళ్ళేసరికి అక్కడ ఏమిలేకపోవడం జరుగుతుంది. వీటి వలన డయల్ 100 వంటి అత్యవసర సేవలు అకతాయిలు చేసే అనవసర కాల్స్ వలన నిజంగా ఆపధలో ఉన్నవారికి ఆలస్యం జరుగుతుంది. అంతేకాకుండా విలువైన సమయం వృదా అవుతుంది.

గత కొన్ని రోజులుగా పశ్చిమగోదావరి జిల్లా, గోపాలపురంకు చెందిన దేగపాటి మురళి (26) ఇతను గత కొంతకాలంగా ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను తన ఫోన్ నుండి ఫ్రికాల్స్ అయిన డయల్ 100, 104, 108 వంటి అత్యవసర నెంబర్లకు ఫోన్ చేసి వారితో అసభ్యంగా మాట్లాడటం చేస్తున్నాడు. ఈ క్రమంలో గత మూడు రోజులలో ఒక్క డయల్ 100కు సుమారు 300 కాల్స్ చేశాడు. ఇందులో ఇతను ఫోన్ చేసినపుడు కంట్రోల్‌రూంలోని మహిళా సిబ్బంది ఫోన్ తీసుకుని మాట్లాడిన సమయంలోనే ఇతను సదరు మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడం చేస్తున్నాడు. వేరే సిబ్బంది ఫోన్ రిసీవ్ చేసుకుంటే ఏమి మాట్లాడ కుండా ఫోన్ కట్ చేసి మళ్ళి అదే పనిగా ఫోన్ చేయడం చేసి మహిళా సిబ్బందితో అసభ్యంగా మాట్లడటం చేశాడు.

దేగపాటి మురళి పదేపదే డయల్ 100కు ఫోన్ చేసి మహిళా సిబ్బందితో అసభ్యంగా మాట్లాడటం మరియు అత్యవసర విధులైన డయల్ 100, 108, 104లకు ఫోన్‌లు చేసి ఆటంకం కలిగించినందుకుగాను ఇతనిని అదుపులోనికి తీసుకుని విజయవాడ కంట్రోల్‌రూంకు తీసుకువచ్చి కంట్రోల్ రూం వారు చేయు పనులను చూపించి, మరియు ఇతనికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఇతనిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

దయచేసి నగర ప్రజలకు తెలియజేయునది ఏమనగా నగరంలో అత్యవసరమైన సేవలైనటువంటి డయల్ 100, 108లకు అవసరమైన సమయంలోనే చేయవల్సిందిగా, అకతాయితనంగా లేదా అనవసరంగా ఫోన్‌లు చేసి విలువైన సమయాన్ని వృదా చేయరాదని తెలియజేస్తున్నాము. అంతేకాకుండా అత్యవసరసేవలను అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ ఫోన్‌నెంబర్లను దుర్వినియోగం చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

---xx---